## టీచింగ్ ఆసుపత్రుల్లో 30 మంది రేడియోగ్రాఫర్లు

- పోస్టింగ్ ఆర్డర్స్ ఇచ్చిన వైద్యారోగ్య శాఖ

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

టీచింగ్ ఆస్పత్రుల్లో 30 మంది రేడియోగ్రాఫర్లను నియమిస్తూ వైద్యారోగ్యశాఖ ఆదేశాలు జారీ చేసింది. కోర్టు కేసు తొలగిపోవడంతో కొత్తగా 30 మంది రేడియోగ్రాఫర్ల నియామకం జరగగా, వీరి సేవలు పూర్తి స్థాయిలో వినియోగించుకునేందుకు వీలుగా బోధనాస్పత్రుల్లో నియమించింది. రాష్ట్ర ప్రజారోగ్య సంచాలకుల అధ్వర్యంలో రేడియోగ్రాఫర్ల పోస్టుల భర్తీ కోసం 2017లో టిఎస్‌పిఎస్‌సి నోటిఫికేషన్ విడుదల చేసింది. అనంతరం అర్హులతో కూడిన సెలక్షన్ లిస్ట్ విడుదల చేయగా, ఆయా పోస్టుల్లో తమకు వెయిటేజీ కావాలని కొందరు అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు కోర్టును ఆశ్రయించారు. దీంతో భర్తీ ప్రక్రియ నిలిచిపోయింది. ఆలస్యం కావడం వల్ల అర్హులైన అభ్యర్థులు నష్టపోతున్న విషయాన్ని గుర్తించిన ప్రభుత్వం, ప్రక్రియ త్వరగా పూర్తి అయ్యేలా చొరవ చూపింది. ఈ క్రమంలో కేసును కొట్టేస్తూ హైకోర్టు తీర్పు ఇవ్వడంతో భర్తీకి మార్గం సుగమమైంది. టిఎస్‌పిఎస్‌సి సెలక్షన్ లిస్ట్ విడుదల చేసిన వెంటనే, సోమవారం కౌన్సిలింగ్ నిర్వహించి, వారికి పోస్టింగులు ఇస్తూ ఆరోగ్య శాఖ ఆదేశాలు జారీ చేసింది.

# అడవులు కార్పొరేట్లకు ధారాదత్తం..

- అటవీ హక్కుల్ని కాలరాస్తే ఉద్యమమే..
- ఆదివాసీ,అటవీ హక్కుల పరిరక్షణ సమన్వయ కమిటీ

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

దేశంలోని అడవులను కార్పొరేట్లకు ధారాదత్తం చేయాలని కేంద్ర ప్రభుత్వ చూస్తున్నదని, అటవీ హక్కుల చట్టాలను ఉల్లంఘిస్తే ఉద్యమం తప్పదని ఆదివాసి అటవీ హక్కుల పరిరక్షణ సమన్వయ కమిటీ నేతలు హెచ్చరించారు. సోమవారం హైదరాబాద్‌లోని మార్క్స్ భవన్‌లో మాజీ ఎంపి, ఆదివాసీ అధికార్ రాష్ట్రీయ మంచ్ జాతీయ కన్వీనర్ డాక్టర్ మిడియం బాబురావు అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సమన్వయ కమిటీ కన్వీనర్ వేముల పల్లి వెంకట్రామయ్య మాట్లాడుతూ దేశంలోని అడవులను కార్పొరేట్లకు ధారాదత్తంచేస్తూ, అటవీ హక్కులను కాలరాస్తూ, మోడీ ప్రభుత్వం తెచ్చిన అటవీ సంరక్షణ నియమాలు-2022ను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.

రాష్ట్రంలో అటవీ హక్కుల చట్టం అమలు ఎండమావిగా మారిందని ఆరోపించారు. ఎనిమిదేళ్లుగా ఈ చట్టాన్ని అమలు చేయలేదని చెప్పారు. 2021 నవంబర్, డిసెంబర్ నెలలో అర్జీలు తీసుకుని ఏడాది గడిచినా వాటి పరిశీలన నేటికీ ఎందుకు పూర్తికాలేదో చెప్పాలన్నారు. పైగా చట్టాన్ని వక్రీకరించి ఉపగ్రహ ఛాయాచిత్రాల ప్రాతిపదికగా అర్జీలు తిరస్కరించడం చట్ట వ్యతిరేకమని చెప్పారు. మిడియం బాబూరావు మాట్లాడుతూ అటవీ సంరక్షణ నియమాలు-2022 అటవీ హక్కుల చట్టాన్ని, నియమాలను, ఉల్లంఘిస్తున్నాయని చెప్పారు. వాటి అమలును ఆపాలని కోరుతూ 26-9-2022న జాతీయ షెడ్యూల్డ్ తెగల కమిషన్, కేంద్ర పర్యావరణ, అడవుల మంత్రిత్వ శాఖకు ఒక లేఖ రాసిందని తెలిపారు. దీనికి జవాబుగా రాసిన వివరణలు జాతీయ షెడ్యూల్ తెగల కమిషన్ లేవనెత్తిన అటవీ హక్కుల చట్టం ఉల్లంఘనలను దాటవేస్తూ, అటవీ సంరక్షణ నియమాలు-2022ను గుడ్డిగా, మొండిగా 10-11-2022న సమర్ధించుకోవటాన్ని ఖండిస్తున్నామన్నారు. ప్రభుత్వం అనుసరిస్తున్న కార్పొరేట్ల అనుకూల చట్టాలను, విధానాలను నిరసిస్తూ ఆందోళన కార్యక్రమాలు చేపట్టనున్నట్టు సమన్వయ కమిటీ తీర్మానించిందని తెలిపారు.

సమావేశంలో మాట్లాడుతున్న కమిటీ నేతలు

**కార్యాచరణ..**

- ఈ నెల 27 నుంచి ఫిబ్రవరి ఐదు వరకు ప్రచార కార్యక్రమాన్ని చేపట్టాలి.
- ఫిబ్రవరి 20న హైదరాబాద్‌లోని ధర్నా చౌక్ లో మహాధర్నా కార్యక్రమాన్ని ఉదయం 10:30 నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు నిర్వహించాలి. ప్రతిపక్ష పార్టీలనాయకులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ, ఎంపీలను ఆహ్వానించాలి.
- ఫిబ్రవరి 6, 7 తేదీలలో మండల కేంద్రాల్లో, 13న ఐటిడిఎ, జిల్లా కేంద్రాల్లో ఆందోళనలు చేపట్టాలి.
- ఫిబ్రవరి నెలాఖరు వరకు ప్రభుత్వం స్పందించకపోతే మార్చి మొదటి వారంలో ఏజెన్సీ సడక్ బంద్ కార్యక్రమానికి పిలుపునివ్వాలి.
- రాష్ట్రపతి, జాతీయ ట్రైబల్ కమిషన్, కేంద్ర గిరిజన వ్యవహారాల శాఖ, పార్లమెంటు సభ్యులు, రాష్ట్ర శాసనసభ్యులు, ప్రత్యేకంగా ఆదివాసీ తెగల ప్రజాప్రతినిధులకు వినతి పత్రాలు ఇవ్వాలి.

సమావేశంలో మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య, సమన్వయ కమిటీ కన్వీనర్ కెచ్చల రంగారెడ్డి, సిపిఐ(ఎంఎల్) నాయకులు ప్రసాద్, ఏఐకేఎంఎస్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వి కోటేశ్వరరావు, మండల వెంకన్న, గుండాల ఎంపిపి ముక్తి సత్యం, ఎఐకెఎంఎస్ నాయకులు తుపాకుల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

### రైతు వ్యతిరేక కేంద్ర ప్రభుత్వ విధానాలకు నిరసనగా..

## 26న జిల్లా కేంద్రాల్లో వాహన ర్యాలీలు

- వైఎంసిఎ నుంచి ఆర్‌టిసి క్రాస్‌రోడ్ వరకు ప్రదర్శన
- సంయుక్త కిసాన్ మోర్చా పిలుపు

ప్రజాశక్తి -హైదరాబాద్ బ్యూరో

కేంద్ర ప్రభుత్వ రైతు వ్యతిరేక విధానాలకు నిరసనగా ఈ నెల 26న జిల్లా కేంద్రాల్లో వాహన ర్యాలీలు నిర్వహించాలని సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్‌కెఎం) పిలుపునిచ్చింది. హైదరాబాద్ నగరంలో నారాయణగూడ (వైఎంసిఎ) నుంచి ఆర్‌టిసి క్రాస్‌రోడ్ వరకు వాహన ప్రదర్శన ఉంటుందని పేర్కొంది. విద్యానగర్‌లోని మార్క్స్‌భవన్‌లో ఎస్‌కెఎం రాష్ట్ర కమిటీ సోమవారం సమావేశమైంది. ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర నాయకులు తీగల సాగర్, పశ్యపద్మ, వేములపల్లి వెంకట్రామయ్య, జక్కుల వెంకటయ్య, ప్రసాదన్న మాట్లాడుతూ....కనీస మద్దతు ధరల చట్టం చేయడం, విద్యుత్ సవరణ బిల్లు ఉపసంహరణ, రైతు రుణమాఫీ, లఖింపూర్ ఘటనకు బాధ్యులైన వారిని శిక్షించాలని డిమాండ్ చేశారు. మూడు సాగు చట్టాలను రద్దు చేయాలనే ఉద్యమంలో అమరులైన కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని, రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర ఇవ్వాలని డిమాండ్ చేశారు. సన్న, చిన్న కారు రైతులకు కౌలు రైతులకు బ్యాంకుల నుంచి రుణ సదుపాయం కల్పించాలని కోరారు. కేరళ ప్రభుత్వ తరహాలో కేంద్ర ప్రభుత్వం రైతురుణ మాఫీ చట్టం తేవాలని డిమాండ్ చేశారు. రైతులు, కార్మికులు, వ్యవసాయ కూలీలు, చేతివృత్తులు, మహిళలు, విద్యార్థి, యువజనులు, గిరిజన, సామాజిక, మైనారిటీ సంఘాలు ఐక్యంగా వాహన ర్యాలీలో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బాల్‌రాజు(ఎఐటియుసి), మధు(సిఐటియు), శ్రీరాంనాయక్ (గిరిజనసంఘం), ఝాన్సీ (పిఒడబ్ల్యు), ప్రదీప్ (పివైఎల్), పి జంగారెడ్డి, మూడ్‌శోభన్ (తెలంగాణరైతుసంఘం), కోటేశ్వరరావు, మండలవెంకన్న (ఎఐకెఎంఎస్), నీతు శర్మ (తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం) తదితరులు పాల్గొన్నారు.

## నటి రష్మికతో మోడలింగ్ అంటూ మోసం

### ఇద్దరు బాలీవుడ్ నటులు అరెస్ట్

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

మోసాలకు పాల్పడుతున్న ఇద్దరు బాలీవుడ్ నటులను సైబరాబాద్ పోలీసులు సోమవారం అరెస్టు చేశారు. నిందితులిద్దరూ యువతకు మోడలింగ్‌లో అవకాశం కల్పిస్తామని, ప్రపంచవ్యాప్తంగా ర్యాంప్ షోలలో పాల్గొనేందుకు సహకరిస్తామని మోసాలకు పాల్పడ్డారు. ఈ మేరకు బాలీవుడ్‌కు చెందిన నటులు అపూర్ అశ్విన్, నటాషా కపూర్‌ను సైబర్ క్రైం పోలీసులు అరెస్టు చేశారు. ప్రముఖ నటి రష్మిక మందానతో మోడలింగ్ చేసేందుకు అవకాశం కల్పిస్తామంటూ వ్యాపారవేత్తల పిల్లలకు మాయమాటలు చెప్పి భారీగా నగదు వసూలు చేశారు. ఒక వ్యాపారవేత్త నుంచి ఏకంగా రూ.20 లక్షలు వసూలు చేసి టోకరా వేసినట్లు పోలీసుల దర్యాప్తులో తేలింది. ఈ ఇద్దరూ కాస్మోపొలిటన్ మోడల్ పేరుతో వెబ్‌సైట్ నిర్వహిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు.

# ప్రజల ప్రాణం గాలిలో దీపమేనా?

- గుంతలపై మట్టి పోయడానికీ నిధుల్లేవా..?
- ముషంపల్లి నుంచి నల్లగొండకు డబుల్ రోడ్డు వేయాలి
- కలెక్టరేట్ వరకు పాదయాత్ర, ధర్నా

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

"పాలకులు మారినా.. ప్రభుత్వాలు మారినా.. ప్రజల బతుకులు మారడం లేదు.. 15 ఏళ్లగా ముషంపల్లి రోడ్డు అతుకుల గతుకులుగా మారింది.. ఆ రోడ్డులో ప్రయాణం చేసే ప్రజల ప్రాణం గాలిలో దీపంగా మారింది.. ప్రజా సమస్యలపై పాలకులకు పట్టింపే ఉండటం లేదు" అని సిపిఎం జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. గుంతల మయంగా మారిన రోడ్డును డబుల్‌గా మారుస్తూ వెంటనే వేయాలని డిమాండ్ చేస్తూ సిపిఎం నల్లగొండ మండల కమిటీ ఆధ్వర్యంలో ముషంపల్లి గ్రామం నుంచి పాదయాత్ర చేపట్టారు. ఈ పాదయాత్రను ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి ప్రారంభించారు. వెలుగుపల్లి, అన్నారం, అన్నారెడ్డి గూడెం, రసూల్‌పురం గ్రామాల ప్రజలు సుమారు వెయ్యి మందికిపైగా కలెక్టరేట్ వరకు పాదయాత్రగా వచ్చారు. అనంతరం కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ.. రోడ్డు గుంతలమయంగా మారడంతో అనేకమంది ప్రమాదాలకు గురయ్యారని, కొంతమందికి తీవ్ర గాయాలపాలయ్యారని, కొందరు మరణించారని తెలిపారు. అయినా ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు.ని ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్‌అండ్‌బి శాఖ వెంటనే సమగ్ర సర్వే నిర్వహించి డబుల్ రోడ్డు వేయాలని డిమాండ్ చేశారు. వెలుగుపల్లి నుంచి రసులుపురం, దుప్పలపల్లి రైల్వే ట్రాక్ వరకు డాంబర్ రోడ్డుగా మార్చేందుకు నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఫిబ్రవరి మూడున రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టే బడ్జెట్‌లో అధిక నిధులు కేటాయించి రోడ్డు నిర్మాణ పనులను వెంటనే చేపట్టాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో పార్టీ ఆధ్వర్యంలో పెద్దఎత్తున ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు. సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు పాలడుగు నాగార్జున మాట్లాడుతూ.. రోడ్డు విషయంలో పాలకులు కనీసం పట్టించుకోవడం లేదన్నారు. గుంటల్లో మట్టి పోయడానికీ నిధులు లేవని చెప్పటం ఏంటని ప్రశ్నించారు. అనంతరం కలెక్టర్ వినయ్‌కృష్ణారెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ పాదయాత్రలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు సయ్యద్ హాషం, పాలడుగు ప్రభావతి, జిల్లా కమిటీ సభ్యులు ఎండి సలీం, దండంపల్లి సత్తయ్య, తుమ్మల పద్మ, మండల కార్యదర్శి నలపరాజు సైదులు పాల్గొన్నారు.

పాదయాత్ర చేస్తున్న సిపిఎం నాయకులు, స్థానికులు

## ఇద్దరు పిల్లలతో గోదావరిలో దూకి తల్లి ఆత్మహత్య

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

ఓ తల్లి తన ఇద్దరు పిల్లలతో కలిసి గోదావరి నదిలో దూకి ఆత్మహత్యకు పాల్పడిన ఘటన నిర్మల్ జిల్లా బాసర క్షేత్రం పరిధిలో సోమవారం జరిగింది. ఇందుకు సంబంధించి పోలీసులు, బంధువులు తెలిపిన వివరాల ప్రకారం.. నిజామాబాద్ జిల్లా కేంద్రానికి చెందిన మానస(27) భర్త నాలుగు సంవత్సరాల కిందట చనిపోయాడు. అప్పటి నుంచి కొడుకు బాలాదిత్య (8), భవ్యశ్రీ (7)తో కలిసి నిర్మల్‌లో తమ్ముడి ఇంటి వద్ద ఉంటూ పిల్లలను పోషిస్తోంది. పట్టణంలోని ఎల్‌విఆర్ షాపింగ్ మాల్‌లో పనిచేస్తోంది. సోమవారం పిల్లలతో కలిసి గోదావరిలో దూకి ఆత్మహత్య చేసుకుంది. చిన్నారుల మృతదేహాలను చూసి పలువురు కంటతడి పెట్టారు. చిన్నారుల స్కూలు బ్యాగులు నది తీరం మెట్లపై ఉన్నాయి. మహబూబ్‌నగర్‌కు చెందిన ఈ కుటుంబం 14 సంవత్సరాలుగా నిజామాబాద్ పట్టణంలో నివసిస్తోంది. ఘటనా స్థలాన్ని సిఐ వినోద్‌రెడ్డి పరిశీలించారు. మత్స్యకారుల సాయంతో మృతదేహాలను బయటకు తీయించి భైంసా ఏరియా ఆస్పత్రికి తరలించారు. అయితే, వారి ఆత్మహత్యకు కారణాలు తెలియరాలేదు. బంధువుల ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ మహేష్ తెలిపారు.

## జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం రిలే దీక్షలు

- టిడబ్ల్యుజెఎఫ్ తీర్మానం
- జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలివ్వాలి
- రైల్వేపాసుల కోసం ఎంపిలకు వినతిపత్రాలు
- పూర్తిస్థాయిలో హెల్త్‌కార్డులు అమలుచేయాలని డిమాండ్

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

దీర్ఘకాలికంగా జర్నలిస్టుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టిడబ్ల్యుజెఎఫ్) రాష్ట్ర కమిటీ డిమాండ్ చేసింది. ఇళ్ల స్థలాలపై వెంటనే ప్రభుత్వ విధానాన్ని ఖరారు చేయాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర కేంద్రం హైదరాబాద్‌తోపాటు అన్ని జిల్లా కేంద్రాలు, నియోజకవర్గ కేంద్రాలు, మండల కేంద్రాల్లోని జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు మంజూరు చెయాలని కోరారు. సమస్యల పరిష్కారం కోసం హైదరాబాద్‌లో మూడు రోజుల పాటు ఈ నెలాఖరులో నిరసన దీక్షలు చేపట్టాలని తెలంగాణ ఫెడరేషన్ రాష్ట్ర ఆఫీస్ బేరర్ల సమావేశం తీర్మానించింది. హైదరాబాద్‌లోని ఫెడరేషన్ రాష్ట్ర కార్యాలయంలో జరిగిన ఆఫీసు బేరర్ల సమావేశానికి ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు మామిడి సోమయ్య అధ్యక్షత వహించారు. ప్రధాన కార్యదర్శి బి బసవపున్నయ్య గత కార్యకలాపాలపై నివేదికను ప్రవేశపెట్టారు. రాష్ట్రంలో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను చర్చించి ఆఫీస్ బేరర్ల సమావేశం పలు తీర్మానాలను ఆమోదించింది. జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సమస్యను పరిష్కరించాలని కోరుతూ హైద్రాబాద్‌లోని ఇందిరా పార్క్ వద్ద రిలే నిరాహార దీక్షలు చేపట్టాలని, ఈ దీక్షల్లో అన్ని జిల్లా కమిటీల బాధ్యులు, జర్నలిస్టులు పాల్గొనాలని సమావేశం సూచించింది. ఇంళ్ల స్థలాల సమస్య గత 35 సంవత్సరాలుగా రాష్ట్రంలో పెండింగులో ఉందని గుర్తుచేసింది. ముఖ్యమంత్రి కె చంద్రశేఖర్‌రావు జిల్లాల పర్యటనల సందర్భంగా అనేక చోట్ల హామీలు ఇచ్చారని చెప్పారు . వెంటనె వాటిని పరిష్కరించాలని కోరారు. అలాగే హౌసింగ్ సొసైటీలతో సంబంధం లేకుండా హైదరాబాద్‌లోనూ అనేక మంది జర్నలిస్టులు ఇళ్ల స్థలాల కోసం ఏళ్ల తరబడి ఎదురుచూస్తున్నారని అభిప్రాయపడ్డారు. అదేవిధంగా జర్నలిస్టుల రైల్వే రాయితీ పాసుల సమస్యను పార్లమెంటు సమావేశాల్లో చర్చించి వాటిని పునరుద్ధరించాలని విజ్ఞప్తి చేశారు. ఇందుకోసం రాష్ట్రవ్యాప్తంగా ఆయా పార్టీలకు చెందిన పార్లమెంటు సభ్యులకు వినతిపత్రాలు సమర్పించాలని సమావేశం తీర్మానించింది. జర్నలిస్టులకు రాష్ట్ర ప్రభుత్వం జారీచేసిన హెల్త్ కార్డులు ప్రయివేటు, కార్పోరేట్ ఆసుపత్రుల్లో సరిగా పనిచేయడం లేదని, ఈ సమస్యపై వెంటనే వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీష్‌రావును మరోసారి కలవాలని నిర్ణయించింది. అలాగే ఫెడరేషన్ రాష్ట్ర కార్యవర్గ సమావేశం ఫిబ్రవరి ఐదున నిర్వహించాలని, అనంతరం రాష్ట్ర విస్తృతస్థాయి సమావేశం నిర్వహించాలని నిర్ణయించినట్టు వారు తెలిపారు. ఈ సమావేశంలో ఫెడరేషన్ ఆఫీసు బేరర్లు పాల్గొన్నారు.

ఆందోళన చేస్తున్న పిఇటి అభ్యర్థులు

## పిఇటి ఫలితాలను వెంటనే విడుదల చేయాలి

- 2017 పరీక్ష అభ్యర్థుల ఆందోళన

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

హైకోర్టు ఉత్తర్వులు అనుసరించి 2017 గురుకుల పిఇటి ఫలితాలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ పిఇటి అభ్యర్థుల సంఘం నాయకులు సోమవారం హైదరాబాద్‌లో ఆందోళనకు దిగారు. వివిధ జిల్లాల నుంచి పిల్లలతో సహా తరలివచ్చిన అభ్యర్థులు.. నాంపల్లిలోని తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ముందు రోడ్డుపై బైఠాయించారు. కమిషన్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షుడు సదానంద్ గౌడ్ మాట్లాడుతూ.. 2017 సెప్టెంబర్‌లో గురుకుల పోస్టులకు పిఇటి పరీక్షలు రాసినప్పటికీ ఇంతవరకు ఫలితాలు విడుదల చేయలేదన్నారు. కమిషన్ చైర్మెన్ ఉద్దేశపూర్వకంగానే ఫలితాలు ప్రకటించకుండా నిరుద్యోగుల జీవితాలతో ఆడుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఫలితాలు వెల్లడించకపోవడంతో మనస్తాపానికి గురై ఎనిమిదిమంది అభ్యర్థులు ఆత్మహత్య చేసుకున్నారని గుర్తుచేశారు. ఎంపికైన అభ్యర్థులకు ఉద్యోగాలు ఇవ్వకుండా టిఎస్‌పిఎస్‌సి జాప్యం చేస్తుందన్నారు. 616 పోస్టులకుగానూ 1:2 ప్రాతిపదికన 1232 మంది అభ్యర్థులు గతంలో ఎంపిక అయ్యారని తెలిపారు. ఇంతవరకు వాటి వివరాలు వెబ్‌సైట్‌లో పెట్టలేదన్నారు. అభ్యర్థులకు కుటుంబ పోషణ భారం అవుతోందని.. వారు మనోధైర్యం కోల్పోయి ఆత్మహత్య చేసుకోకుండా ఉండాలంటే.. ముఖ్యమంత్రి కెసిఆర్ జోక్యం చేసుకుని వెంటనే ఫలితాలు ప్రకటించాలని కోరారు. లేనిపక్షంలో ప్రగతిభవన్‌ను ముట్టడిస్తామని హెచ్చరించారు.

**BEFORE THE MOTOR ACCIDENT CLAIMS TRIBUNAL AT BANGALORE (SCCH-09)**
**MVC. No. 4727 OF 2022**

**BETWEEN: Sri Krishnamurthi @ Krishna**, S/o Venkatappa, Bannerghatta, Mahanthalingapura, Bangalore-83 ... **PETITIONER**

**AND: The Proprietor Standard Information Service, Pvt Ltd.** and another ... **RESPONDENTS**

**ISSUE NOTICE TO 1st RESPONDENT**

**To, The Proprietor Standard Information Service Pvt Ltd,** R/o H.N.O.7-144, Nagaram Keesara MandalMeechal, Hyderabad, Telangana-560083. (Owner of the vehicle Eicher Canter beg. No. TS-08-UG-6324)

Whereas the above named petitioner has filed this claim petition against the above named respondent before this Hon'ble court for compensation of **Rs 15,00,000/-** for accidental injuries, the accident occurred on 05/08/2022, at about 3:40 P.M. Jigani Industrial Area, towards Kalubalu Cross, towards TATA Advance Company, accident between the two wheelers, motor cycle bearing Reg. No. KA-05-JP-3031 and another vehicle Eicher Canter bearing Reg No. TS-08-UG-6324, You are hereby summoned to appear in this court in person or through a pleader, duly instructed on **15/02/2023 at 11:00 .A M.** before (SCCH -9) to show cause against the claim petition failing which the petition will be heard and determined exparte.

Given under my hand and seal of the court on 19/01/2023.

By order of the court, Assistant Registrar, Court of Small Causes, Bangalore.

Advocate for Petitioner
**Bhanumathi .S**
**CONSULTANT & ADVOCATE**
No. 1, "Mallikarjuna Nilaya", Near Shanimahathma Temple, Mantapa Road, Mallasandra, T. Dasarahalli, Bangalore-560057.

**మహారాజశ్రీ తెనాలి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో**
**E.P. NO. 64/22 in OS. No. 79/2019**

Between JDR To, S/o,
బీమవరపు సుబ్బారెడ్డి (డైడ్)
బీమవరపు బసిలిరెడ్డి
vs ...DHRS
గుదిబండి రాజేంద్ర ...JDR

TO,
గుదిబండి రాజేంద్ర S/o నాగిరెడ్డి, ప్లాట్ నెం. 205, బుద్ధదేవ్ అపార్ట్‌మెంట్, కీర్తిలాల్ జ్యూవలరీ షాపు ప్రక్కరోడ్, సోమాజిగూడ, హైదరాబదు, తెలంగాణా రాష్ట్రం.

పై నెంబరు E.P. 64/2022 in OS. No. 79/2019లో మీకు శ్రీకోర్టు ద్వారాను, రిజిస్టారు పోస్టు ద్వారాను అనేక పర్యాయములు నోటీసులు పంపించినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున మీకు ఈ పేపరు ప్రకటన ద్వారా నోటీసు పంపించ వలసినదిగా పైకోర్టు వారు ఆర్డరు వేస్తు ది.27-01-2023వ తేదికి వాయిదా వేసి ఉన్నారు. సదరు వాయిదా రోజు ఉదయం 10.30ని॥లకు పైకోర్టు వారి ఎదుట మీరు స్వయముగా గాని, న్యాయవాది ద్వారా గాని హాజరై మీకు గల అక్షేపణలు తెలుపుకొనవలెను. లేని ఎడల శ్రీకోర్టు వారిచే మీ పరోక్షముగా విచారించి తీర్మానించబడునని యిందు మూలముగా తెలియపరచడమైనది.

(శ్రీకోర్టు వారి ఉత్తర్వుల ప్రకారము)
వాయిదా: 27-01-2023 ఇట్లు
మాదినేని రామ్‌ప్రసాద్
డి.హెచ్.ఆర్. తరుపు న్యాయవాది
సెల్ నెం. 9246469955

**In The Court Of The 1st Addl. Junior Civil Judge :: Eluru**
**I.A.No. 243/2020**
**in O.S.No. 443/2020**

*Between:*
Smt. V.Sirisha ...*Petitioner /Plaintiff*
AND
M.Nagendra Kumar and 8 Others ...*Respondents /Defendants*

పై నెంబరు దావాలో 6వ రెస్పాండెంటు అయిన R6: Smt Turaga lakshmi Surya Lalitha, W/o. Desuraju, R/o. D.No. 3-126-1, Bhavani Nagar Street, Nacharam Hyderabad, Telangana State. 7వ రెస్పాండెంటు అయిన R7: Sri Turaga Ramu, S/o. Desuraju, R/o. D.No. 3-126-1, Bhavani Nagar Street, Nacharam Hyderabad, Telangana State. అను వారికి నోటీసులు అమలు కొనకు **ది.30-01-2023 రోజున వాయిదా అయి ఉన్నది. సదరు వాయిదా రోజు స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని కోర్టుకి హాజరు అయ్యి ఆక్షేపణలు తెలుపుకొనవలెను.** లేని ఎడల వారి పరోక్షమందు తీర్మానించెదరు.

**(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)**

ఏలూరు, **ఈ.శ్రీనివాసబాబు,**
21-1-23. అడ్వకేట్, ఏలూరు.

**IN THE COURT OF THE HON'BLE MACT CHAIRMAN- CUM-X- ADDL CHIEF JUDGE, CITY CIVIL COURT AT: HYDERABAD**
**MVOP 1496 OF 2022**

**Between:**
**K. Gopichandu** ...**Petitioner**
**A N D**
**Kavitha Sunkari and others** ...**Respondents**

**To,**
**Nagesh Jogi S/o. J. Lakshmaiah, Age: Major, Occ: Driver of the Crime vehicle, R/o: 4-47, Pasranagarm Village, Govindaraopet Mandal, Mulugu Dist- 506172.** **-R-3**

**NOTICE**

Please take notice that the above MVOP No. 1496 of 2022 is filed against you and another for grant of compensation and the above case is posted for your appearance on 09-02-2023 ar 10:30 A.M. in person or by an advocate, failing which the case will be decided on merits in your absence.

**(BY ORDER OF THE COURT)**
**T. Shyam Sunder**
**Advocate,**
**Plot No. Phase-IV,**
**Vanasthalipuram,**
**Hyderabad-500070**
**Cell: 9704770735**

**IN THE COURT OF THE XVII ADDL. SENIOR CIVIL JUDGE, CITY CIVIL COURTS, AT: HYDERABAD**
**O.S.NO. 304 OF 2020**

**Between:**
**Ravula Gouri Shankar** **... Plaintiff**
**A N D**
**Ravula Saraswathi & Others** **... Defendants**

**To,**
**1. Sudheer, S/o. Not Known**
**R/o. Flat No. 103, H.No. 16-11-16/10/145, Prashanthnagar, Moosarambagh, Hyderabad (def. No. 8)**
**2. Madhukrishna, S/o. Not known**
**R/o. Flat No. 101, H.No. 16-11-16/10/145, Prashanthnagar, Moosarambagh, Hyderabad (def. No. 9)**
**3. Krishnudu, S/o.Not Known**
**R/o. Flat No. G5, H.No. 16-11-16/10/145, Prashanthnagar, Moosarambagh, Hyderabad (def. No.10)**
**4. Kishore, S/o. Not Known**
**R/o. H.No. 2-2-821, Kurma Basti, Amberpet, Hyderabad ( def.no.11)**

Please take notice that the above plaintiff filed suit for partition and separate possession and the said suit stand posted for your appearance on **22-02-2023** before the above court. Please do appear before the said court on the said date at **10:30 A.M.** in person or through counsel, failing which the matter will be decided in your absence

**BY ORDER OF THE COURT**
**L. Bhaskar Rao**
**P. Prabhakar & M. Anusha**
**Advocates for plainriff**
**H.no. 16-11-1/5/11,**
**Saleemnagar, Malakpet,**
**Hydrabad- 500036.**

**IN THE COURT OF THE XVII ADDL. SENIOR CIVIL JUDGE, CITY CIVIL COURTS, AT: HYDERABAD**

**I.A. No. 317 OF 2022**
**IN**
**O.S.NO. 304 OF 2020**

**Between:**
**Ravula Gouri Shankar** **...Petitioner/. Plaintiff**
**A N D**
**Ravula Saraswathi & Others** **...Respondent/Defendants**

**To,**
**1. Sudheer, S/o. Not Known**
**R/o. Flat No. 103, H.No. 16-11-16/10/145, Prashanthnagar, Moosarambagh, Hyderabad (def. No. 8)**
**2. Madhukrishna, S/o. Not known**
**R/o. Flat No. 101, H.No. 16-11-16/10/145, Prashanthnagar, Moosarambagh, Hyderabad (def. No. 9)**
**3. Krishnudu, S/o.Not Known**
**R/o. Flat No. G5, H.No. 16-11-16/10/145, Prashanthnagar, Moosarambagh, Hyderabad (def. No.10)**
**4. Kishore, S/o. Not Known**
**R/o. H.No. 2-2-821, Kurma Basti, Amberpet, Hyderabad ( def.no.11)**

Please take notice that the above plaintiff filed suit for partition and separate possession and the said suit stand posted for your appearance on **22-02-2023** before the above court. Please do appear before the said court on the said date at **10:30 A.M.** in person or through counsel, failing which the matter will be decided in your absence

**BY ORDER OF THE COURT**
**L. Bhaskar Rao**
**P. Prabhakar & M. Anusha**
**Advocates for plainriff**
**H.no. 16-11-1/5/11,**
**Saleemnagar, Malakpet,**
**Hydrabad- 500036.**

**BEFORE THE MOTOR ACCIDENT CLAIMS TRIBUNAL AT BANGALORE (SCCH-08)**
**MVC No. 2379/2022**

**Keshava .M,** No. 249, National Park Road, opp. Kalyani Bannerghatta, Bangalore City, Karnataka ... **PETITIONER**

**Michael John Mariys,** ICICI Lombard, Gen Ins Co Ltd, Office at No. 121, the estate Building, 9th Floor, Dickenson Road, MG Road, Bangalore-560042, & another ... **RESPONDENTS**

**NOTICE TO RESPONDENTS No.1**

**Michael John Mariys,** S/o Mariyas John, D. No. 29-1430/1486, P. No.145, Kakatiya Nagar Neredmet, Hyderabad, Telangana-560056, Owner of the Motor Cycle Reg No. (TS-08-HT-3940)

Take notice that the above claim petition has been filed against you by the petitioner claiming compensation of **Rs. 30,000,00/- (thirthy lakhs only)** for Severe Injuries sustained in a road traffic accident, which occurred on 18/03/2022 at about 6:30 A.M. at Near Bangalore one park, 50 feet Road, avalahalli Bangalore City, Bangalore, Karnataka, by your motorcycle, Reg No. TS-08-HT-3940 involving in the accident.

Hence you here by directed to present before this Hon'ble court on **03/03/2023 at 11:00 A.M.** in personally or through a pleader duly instructed by you, failing which the matter will be heard in your absence, placing experte.

Given under my hand and seal of the court this 17/01/2023.

By order of the court, Assistant Registrar, Court of Small Causes, Bangalore.

Advocate for Petitioner
**H. Kumara**

**మహారాజ శ్రీ కర్నూలు నాలుగవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో**
**O.S NO. 253 / 2020**

శ్రీమతి. M.నీలాబాయి. ...వాది
**-Vs-**
B.K.చంద్రశేఖర్ వగైరా. ...ప్రతివాదులు

**2వ ప్రతివాదికి దావా సమన్లు**

2.B.K. సతీష్ కుమార్ తండ్రి లేట్ బాలకంబరి రామ మూర్తి, ప్రైవేట్ లేక్చరర్, ఇంటి నెం. 20/169-2-B-1,R.B నగర్, శంషాబాద్, హైదరబాద్, తెలంగాణ స్టేట్.

పై నంబరు దావా లో వాది ప్రతివాదిపైన 19-06-2017 వ తేదిన వాది పేర వ్రాయించి ఇచ్చిన అగ్రిమెంట్ తాలుకు షెడ్యూలు ఆస్తిని రిజిస్టరు చేసి ఇవ్వమని కోరుతూ దావా దాఖలు చేసినాడు. ఇందులో 2వ రెస్పాండెంటు అయిన నీకు ఏమైన అక్షేపణలు వున్న యెడల 7-02-2023 వ తేది ఉదయం 10.30 గం.లకు పై కోర్టులో మీరుకాని మీ తరుపు న్యాయవాదికాని హజరై మీకు గల అభ్యంతర ములు తెలుపుకోవలెను. లేనియెడల మీ పరోక్షమున విచారించి తీర్మానింపబడునని ఇందుమూలముగా తెలియజేడమైనది.

**SCHEDULE :**
The House bearing D.no.41/359 ground and 1st floor situated within the Municipal limits of Kothapeta, Kurnool.

**Bounded as follows:**
East : House of Bharathi Bai,
West : Road Rasta,
North : House of Padma Bai,
South : House of Fathima Bee,

**Measurments :**
East to West : 48 feet,
North to South : 111/2 feet.

**కోర్టు వారి ఉత్తర్వుల మేరకు**

**తేది : 7-02-2023**

S.MD.హనీఫ్,
షేక్. షఫీ,
వాది పరం న్యాయవాదులు, కర్నూలు.

# త్రిముఖ వ్యూహంతో ముందుకు

- భావ సారూప్యత సంఘాలతో ఐక్య ఉద్యమాలు
- ఉత్పాదక వర్గాలతో కలిసి పోరాటాలు
- సిఐటియు జాతీయ కోశాధికారి ఎం సాయిబాబు

సమావేశంలో మాట్లాడుతున్న ఎం సాయిబాబు

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

మరిన్ని సమరశీల పోరాటాలకు సమాయత్తం కావాలని బెంగళూరులో జరిగిన సిఐటియు 17వ జాతీయ మహాసభ పిలుపునిచ్చినట్టు జాతీయ కోశాధికారి ఎం సాయిబాబు తెలిపారు. త్రిముఖ వ్యూహంతో ముందుకెళ్లాలని నిర్ణయం తీసుకున్నట్టు చెప్పారు. మరిన్ని పోరాటాలకు త్రిముఖ వ్యూహంతో ముందుకెళ్లాలని మహాసభలో నిర్ణయించినట్టు వివరించారు. ఖమ్మంలోని సుందరయ్య భవనంలో సోమవారం సమావేశంలో ఆయన మాట్లాడారు. 18 నుంచి 22వ తేదీ వరకు బెంగళూరులోఅత్యంత ఉత్సాహపూరిత వాతావరణంలో జరిగిన ఈ మహాసభకు వరల్డ్ ఫెడరేషన్ ఆఫ్ ట్రేడ్ యూనియన్ ప్రెసిడెంట్ వాంబిష్ క్రిష్టిన్‌తోపాటు చేగువేరా కుమార్తె అలైదా ప్రత్యేక ఆకర్షణగా నిలిచినట్టు చెప్పారు. ధరల పెరుగుదలకు అనుగుణంగా మౌలిక వసతుల కల్పనలో ప్రభుత్వం విఫలమవుతుందన్నారు. బిజెపి నయా ఉదారవాద విధానాల వల్ల దేశం మరింత సంక్షోభంలోకి కూరుకుపోతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఫలితంగా నిత్యావసర వస్తువుల ధరలు పెరుగుతున్నాయన్నారు. దేశంలో 50 కోట్ల మంది కార్మికులు ఉంటే.. వారిలో 93 శాతం మంది వరకు రూ.పది వేలలోపు వేతనం ఉన్నవారేనని చెప్పారు. వీరి హక్కుల కోసం త్రిముఖ వ్యూహంతో పోరాటాలు నిర్వహించాలని మహాసభ నిర్ణయించినట్టు చెప్పారు. పెట్టుబడిదారీ వ్యవస్థకు అనుగుణంగా నిర్ణయాలు తీసుకుంటున్న ప్రభుత్వ విధానాలను కార్మికులు అర్థం చేసుకునే చైతన్యం తీసుకురావడం మొదటి వ్యూహంగా తెలిపారు. ఎఐటియుసి, ఐఎన్‌టియుసి వంటి భావ సారూప్యత సంఘాలతో కలిసి ఐక్య పోరాటాలు నిర్వహించాలనేది రెండో వ్యూహంగా తెలిపారు. ఉత్పాదకవర్గంగా ఉన్న రైతులు, కూలీలు, కార్మికులు సంపద సృష్టిస్తుంటే ఆ వర్గాలపై దాడులు చేసే విధానాలను ప్రభుత్వం ప్రోత్సహిస్తుందన్నారు.

ఈ నేపథ్యంలో ఆయా వర్గాలతో కలిసి ఐక్య పోరాటాలు నిర్వహించాలనేది మూడో వ్యూహంగా తెలిపారు. ధరల పెరుగుదలకు వ్యతిరేకంగా.. కార్మికుల సమస్యలపై ఏప్రిల్ ఐదున ఢిల్లీలో కార్మిక పోరు, ఐదు లక్షల మందితో మహాధర్నా నిర్వహించనున్నట్టు చెప్పారు. ఈ సమావేశంలో సిఐటియు జిల్లా కార్యదర్శి కళ్యాణం వెంకటేశ్వరరావు, జిల్లా అధ్యక్షులు తుమ్మా విష్ణువర్ధన్, ఉపాధ్యక్షులు యర్రా శ్రీకాంత్, వై.విక్రం, సహాయ కార్యదర్శులు రమ్య, మోదం శ్రీనివాసరావు, పెరుమాళ్లపల్లి మోహన్ రావు, నాయకులు గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# అనాథలకిచ్చిన హామీలు నెరవేర్చాలి

**30న ధర్నాచౌక్ వద్ద అరిగోస దీక్ష : మందకృష్ణ**

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

అనాథలకు సిఎం కెసిఆర్ ఇచ్చిన హామీలను నెరవేర్చాలని అనాథల హక్కుల పోరాట వేదిక (ఎహెచ్‌పివి) వ్యవస్థాపక అధ్యక్షులు, ఎంఆర్‌పిఎస్ జాతీయ అధ్యక్షులు మందకృష్ణ డిమాండ్ చేశారు. సోమవారం హైదరాబాద్ సోమాజీగూడ ప్రెస్‌క్లబ్‌లో సిఎం కెసిఆర్, టిఆర్‌ఎస్ ప్రభుత్వం అనాథలకిచ్చిన హామీలను గుర్తు చేస్తూ ఎహెచ్‌పివి వర్కింగ్ ప్రెసిడెంట్ బి.వెంకటయ్య అధ్యక్షతన రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మందకృష్ణ మాదిగ మాట్లాడుతూ.. అనాథలకు రాష్ట్ర ప్రభుత్వమే అమ్మ, నాన్న అంటూ కెసిఆర్ హామీ ఇచ్చి ఏడు సంవత్సరాల ఏడు నెలల ఏడు రోజులైన సందర్భంగా ముఖ్యమంత్రి 777 సినిమా చూపిస్తామని హెచ్చరించారు. హైదరాబాద్ ఇందిరాపార్కు వద్ద గల ధర్నాచౌక్‌లో 30న అరిగోస దీక్ష నిర్వహించనున్నట్టు ప్రకటించారు. అనాథల హక్కుల సాధనకు జరిగే పోరాటంలో అందరూ కలిసికట్టుగా కదిలిరావాలని పిలుపునిచ్చారు. ప్రతిపక్షాలు, ప్రజా సంఘాలు మద్దతిస్తే అనాథల సమస్యలు పరిష్కారమవుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. యాదగిరిగుట్టలో అనాథలకు రెసిడెన్షియల్ స్కూల్ కట్టిస్తాననీ నమ్మబలికిన కెసిఆర్ రాష్ట్రంలో ఎక్కడా కట్టలేదని తెలిపారు. అనాథలకు గురుకులాలు ఏర్పాటు చేసి బడ్జెట్‌లో నిధులు కేటాయించాలనీ, సరూర్‌నగర్‌లో అనాథలకు కెజి టు పిజి ఉచిత విద్యనందించాలనీ, ఐదు శాతం రిజర్వేషన్లు కల్పించాలనీ, అనాథాశ్రయాలకు ప్రోత్సాహకాలు అందించాలని డిమాండ్ చేశారు. అనాథల కోసం మందకృష్ణ మాదిగ తలపెట్టిన పోరాటానికి ఆయా రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు, ఎన్జీవోలు మద్దతు ప్రకటించాయి. ప్రొఫెసర్ హరగోపాల్ మాట్లాడుతూ రాజ్యాన్ని ప్రజాస్వామీకరించాలనీ, సమాజాన్ని మానవీకరించాలనీ తెలిపారు. సిపిఎం కార్యదర్శి వర్గ సభ్యులు జాన్ వెస్లీ మాట్లాడుతూ అనాథల హామీల విస్మరణ అత్యంత దుర్మార్గం అని అన్నారు. ఎహెచ్‌పివి వర్కింగ్ ప్రెసిడెంట్ బి.వెంకటయ్య మాట్లాడుతూ అనాథలపై దాడులు, అత్యాచారాలు విపరీతంగా జరుగుతున్నాయనీ, అవి వెలుగులోకి రావడం లేదని తెలిపారు. కేవలం నెల రోజుల వ్యవధిలో రాష్ట్రంలో 300కు పైగా దాడులు, అత్యాచారాలు జరిగాయని ఆవేదన వ్యక్తం చేశారు. వీటిని అరికట్టేందుకు వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సమావేశంలో డాక్టర్ మల్లు రవి, రాములు నాయక్ (కాంగ్రెస్), రావుల చంద్రశేఖర్ రెడ్డి (టిడిపి), ఏపూరి సోమన్న (వైఎస్సార్టీపీ), ఇందిరా శోభన్ (ఆప్), అంజయ్య నాయక్ (సిపిఐ), సాధినేని వెంకటేశ్వర్ రావు (సిపిఐ-ఎంఎల్ న్యూడెమోక్రసీ), రాజు (ఎహెచ్‌పివి), అద్దంకి దయాకర్ (తెలంగాణ మాల మహానాడు), జాజుల శ్రీనివాస్ గౌడ్ (బిసి సంక్షేమ సంఘం) నాయకులు కోల జనార్ధన్ (జెఎసి), రాంబాబు (వికలాంగుల హక్కుల పోరాట సమితి) తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్‌లో అమెజాన్ ఎయిర్ సేవలు

- రాష్ట్రానికి భారీ ఎత్తున పెట్టుబడులు మంత్రి కెటిఆర్ వెల్లడి

ప్రజాశక్తి-హైదరాబాద్

ఏడు సంవత్సరాలుగా రాష్ట్రానికి భారీ ఎత్తున పెట్టుబడులు తరలి వస్తున్నాయని ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి కెటిఆర్ అన్నారు. రాష్ట్రం వేగంగా అభివృద్ధి చెందుతుందన్నారు. సోమవారం శంషాబాద్ విమానాశ్రయంలో అమెజాన్ ఎయిర్‌కార్గో విమానమైన ప్రైమ్ ఎయిర్‌ను మంత్రి కెటిఆర్ ప్రారంభించారు. వస్తువుల డెలివరీని వేగవంతం చేసేందుకు ప్రైమ్ ఎయిర్ పేరిట కొత్త సేవలను అమెజాన్ అందుబాటులోకి తెచ్చింది. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ఇండియన్ ఇన్నోవేషన్ ఇండెక్స్‌లో తెలంగాణ రెండో స్థానంలో ఉందని చెప్పారు. అమెజాన్ అతిపెద్ద క్యాంపస్ హైదరాబాద్‌లోనే ఉందని గుర్తు చేశారు. అమెజాన్ వెబ్ సర్వీసెస్ ద్వారా రూ.36,300 కోట్ల పెట్టుబడులు పెడుతోందని వెల్లడించారు. ఏవియేషన్ రంగంలో తెలంగాణ వేగంగా అభివృద్ధి చెందుతోందని వెల్లడించారు. హైదరాబాద్ విమానాశ్రయం ప్రపంచంలోనే అత్యుత్తమ ఎయిర్‌పోర్ట్ అని చెప్పారు. హైదరాబాద్ గ్రీన్‌సిటీ అవార్డును సొంతం చేసుకుందని తెలిపారు. అమెజాన్ ఎయిర్ సేవల్లో భాగంగా ముంబయి, బెంగళూరు, హైదరాబాద్, ఢిల్లీ నగరాలకు వస్తువులను త్వరితగతిన డెలివరీ చేయడానికిగానూ బోయింగ్ 737-800 విమానాలను వినియోగించనుంది. ఇందుకోసం బెంగళూరుకు చెందిన క్విక్‌జెట్ సంస్థతో అమెజాన్ భాగస్వామ్యం కుదుర్చుకుంది. భారత్‌లో ఒక ఇ-కామర్స్ సంస్థ థర్డ్ పార్టీ విమానసేవలను వినియోగించుకోవడం ఇదే తొలిసారి. అమెజాన్ ఎయిర్ వల్ల సుమారు 11 లక్షల మంది సెల్లర్లకు మేలు చేకూరనుందని అమెజాన్ ప్రతినిధి అఖిల్ సక్సేనా తెలిపారు.

# నాలుగున్నరేళ్లు అవమానాలకు గురయ్యాం

- ఎన్‌టిఆర్, వైఎస్‌ను ప్రజలు దేవుళ్లలా కొలిచారు
- ఏ గూటి పక్షులు ఆగూటికే చేరతాయి
- ఆత్మీయ సమ్మేళనంలో మాజీ ఎంపి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి

ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న శ్రీనివాస్‌రెడ్డి

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

నాలుగున్నర సంవత్సరాలుగా బిఆర్ఎస్ పార్టీలో అవమానాలకు గురయ్యాం.. కురువృద్ధుల మాటలు విని ఆత్మగౌరవాన్ని దెబ్బతీశారని మాజీ ఎంపి పొంగులేటి శ్రీనివాస్ ఆవేదన వ్యక్తం చేశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు మండలం ఖమ్మం రోడ్‌లోని ఒక మామిడితోటలో సోమవారం నియోజకవర్గ స్థాయి ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. జడ్‌పి చైర్మెన్ కోరం కనకయ్య అధ్యక్షతన జరిగిన సభలో పొంగులేటి సంచలన వ్యాఖ్యలు చేశారు. తాను ఎదుర్కొన్న అవమానాలన్నింటినీ ఏకరువుపెట్టి బిఆర్ఎస్ పార్టీపై నిప్పులు చెరిగారు.

2013 ఫిబ్రవరి 19న వైఎస్ఆర్ పార్టీ ఆశీస్సులతో ఖమ్మం ఎంపిగా, మరో మూడు ఎమ్మెల్యే స్థానాలు, సిపిఎం ఒక స్థానంలో ప్రజాభిమానంతో గెలిచామన్నారు. కాంగ్రెస్, టిడిపి కంటే ఎక్కువగా స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులను గెలిపించుకున్నామని చెప్పారు. వైసిపి నుంచి టిఆర్ఎస్ పార్టీకి మద్దతు కావాలని కోరగా.. రెండున్నర ఏళ్ల తరువాత టిఆర్ఎస్‌లోకి మారినట్టు చెప్పారు. తన వెంట వచ్చిన వారికి ఎవరికీ ఒక్క పదవి కూడా దక్కలేదన్నారు. బుజ్జగించి కాలయాపన చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. 2018 సార్వత్రిక ఎన్నికల్లో సిట్టింగ్ ఎంపికి సీటు ఇవ్వకుండా వేరే పార్టీ నుంచి వచ్చిన వారికి ఇచ్చారని తెలిపారు. సిఎం కెసిఆర్, మంత్రి కెటిఆర్ మాటలు నమ్మి ఏ పార్టీలోనూ చేరలేదన్నారు. ఇండిపెండెంట్‌గా నామినేషన్ వేయాలని అనేక మంది కోరినా వేయలేదన్నారు. పార్టీ నిబంధనలకు కట్టుబడి ఉన్నానన్నారు. కానీ, ఆ తర్వాత నమ్ముకున్నవారికి ఏమీ ఇవ్వలేదన్నారు. ప్రతి మనిషికీ ఆత్మగౌరవం ఉంటుందని, పదవులు లేకున్నా నిత్యం ప్రజలతోనే మమేకమవుతూ తోచిన సహాయం చేశామని చెప్పారు. నియోజకవర్గం, ఉమ్మడి జిల్లా, తెలంగాణలో అనేక ప్రాంతాల్లో నిరుపేదలు పాకలు వేసుకుని జీవనం సాగించే మాట నిజమన్నారు. 2018 ఎన్నికల సందర్భంగా రెండు రోజుల్లో పోడు భూముల సమస్య పరిష్కరిస్తామన్న సిఎం కెసిఆర్ మాట నిలబెట్టుకోలేదన్నారు.

వైఎస్ఆర్, ఎన్‌టిఆర్‌లను ప్రజలు దేవుళ్లలా కొలిచారని గుర్తు చేశారు. ఉమ్మడి జిల్లా, తెలంగాణలో ఎంపిలు, ఎమ్మెల్యేలను కలుసుకోవాలంటే అనుమతులు, పాస్ పోర్టులు కావాలా..? అడ్డంకులు సృష్టించారని ఆవేదన వ్యక్తం చేశారు. వారికి దీటైన సమాధానం చెప్తానన్నారు. తనకు గౌరవం ఇచ్చినా ఇవ్వకపోయినా జైల్లో పెట్టినా ప్రజలను గుండెల్లో పెట్టుకున్నానన్నారు. విశ్వసనీయత, విలువలు ఉంటాయని ప్రజలు తన వెంట వచ్చారని చెప్పారు. మరో రెండుమూడు నెలలు అన్ని రకాల ఒత్తిడిలు ఉంటాయన్నారు. చివరికి ఏ గూటి పక్షులు ఆ గూటికే చేరతాయన్నారు. తనతో ఉన్న నాయకులను, కార్యకర్తలను పోలీసులు కానీ ప్రజాప్రతినిధులెవరైనా ఇబ్బందులు పెడితే సహించబోమని పొంగులేటి హెచ్చరించారు. అలాంటి వారికి ఎలా మూల్యం చెల్లించాలో తెలుసన్నారు. రాబోయే ఎన్నికల్లో అందరం కలిసి పయనిద్దామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, డిసిసిబి మాజీ చైర్మెన్ మువ్వా విజయ్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

## భారీ అప్పులపై కేంద్రం దృష్టి

**ఈ ఏడాది రూ.16 లక్షల కోట్లు..!**

**న్యూఢిల్లీ :** భారత ప్రభుత్వం భారీ అప్పుల సమీకరణపై దృష్టి పెట్టిందని ఆర్థిక నిపుణులు అంచనా వేస్తున్నారు. వచ్చే ఆర్థిక సంవత్సరం (2023-24) ఎన్నికల ఏడాది కావడంతో మౌలిక వసతుల కల్పన, సంక్షేమం కోసం భారీ ఎత్తున ఖర్చు చేసే అవకాశం ఉందని రాయిటర్స్ పోల్‌లో మెజారిటీ నిపుణులు అభిప్రాయపడ్డారు. ఈ వ్యయాల కోసం భారత్ భారీగా అప్పులను సేకరించే అవకాశం ఉందన్నారు. ఈ నెల 31 నుంచి పార్లమెంటు బడ్జెట్ సమావేశాలు జరగనున్నాయి. 2024 సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో మోడీ ప్రభుత్వానికి చివరి బడ్జెట్ కానుంది. అదే విధంగా ప్రస్తుత ఏడాది 9 రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలు కూడా జరగనున్నాయి. మందగించిన జిడిపిని గాడిలో పెట్టడానికి, ద్రవ్యోల్బణం, నిత్యావసరాల ధరలను నియంత్రించడం, పేదల సంక్షేమం కోసం మోడీ సర్కార్ పెద్ద ఎత్తున ఖర్చు చేసే అవకాశం ఉందన్నారు. ఇందుకోసం రాబోయే ఆర్థిక సంవత్సరంలో 198 బిలియన్ డాలర్ల (దాదాపు రూ.16 లక్షల కోట్లు) రుణాలు సేకరించేందుకు భారత ప్రభుత్వం సిద్ధమైనట్లు రాయిటర్స్ ఆర్థికవేత్తల పోల్ సర్వే వెల్లడిస్తోంది. 2022-23 ఆర్థిక సంవత్సరంలో రూ.14.2 లక్షల కోట్లుగా ఉన్న ఉన్న స్థూల రుణ పరిమితి ఈసారి రూ.16 లక్షల కోట్లకు చేరనున్నట్లు అంచనా వేశారు. 2014లో మోడీ ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన ఏడాదిలో స్థూల వార్షిక రుణాలు రూ.5.92 లక్షల కోట్లుగా ఉంది. 2022 సెప్టెంబర్ ముగింపు నాటికి భారత దేశ మొత్తం రుణాలు రూ.147 లక్షల కోట్లుగా ఉన్నాయి..

## విద్యా, వైద్యం బాధ్యత ప్రభుత్వానిదే...

**ప్రధానికి తెలంగాణ పౌర స్పందన వేదిక కొరియర్ ద్వారా వినతి**

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

కేంద్ర బడ్జెట్ (2023-24)లో విద్యారంగా నికి 10 శాతం, వైద్య రంగానికి ఆరుశాతం చొప్పున కేటాయించాలని తెలంగాణ పౌర స్పందన వేదిక డిమాండ్ చేసింది. ఈ మేరకు ప్రధానమంత్రి నరేంద్రమోడీకి 13789 సంతకా లతో కూడిన వినతిపత్రాన్ని కొరియర్ ద్వారా సోమవారం సమర్పించింది. హైదరాబాదులో 2035 సంతకాలు, రంగారెడ్డిలో 3503, మేడ్చల్ జిల్లాలో 1255, నల్లగొండలో 1254, సూర్యాపేటలో 3115, ఖమ్మంలో1634, యాదాద్రి-భువనగిరిలో 710, హన్మకొండలో 283 మంది ద్వారా సంతకాలు సేకరించినట్టు పౌరస్పందన వేదిక రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి, ఎం.రాధేశ్యాం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కొఠారి కమిషన్ (1964-66) కేంద్ర బడ్జెట్‌లో విద్యా రంగానికి కనీసం 10 శాతం నిధులు కేటాయించాలని సిఫారసులు చేసిందని గుర్తు చేశారు. ఇప్పటి వరకు ఆయా ప్రభుత్వాలు దీన్ని పట్టించుకోలేదని విమర్శించారు. బడ్జెట్‌లో కేటాయించిన నిధులనుసైతం నానాటికీ కుదిస్తున్నాయని పేర్కొన్నారు. ఆరోగ్య రంగానికి కేంద్ర బడ్జెట్‌లో కనీసం ఆరు శాతం నిధులు కేటాయించాల్సి ఉందని వైద్య నిపుణులు సూచిస్తున్నప్పటికీ ఆయా ప్రభుత్వాలు పెడచెవిన పెడుతున్నాయని విమర్శించారు. గత ఐదేండ్లలో విద్యకు 3,04 శాతం, 3.04 శాతం, 3.26 శాతం, 2.67 శాతం, 2.64 శాతం చొప్పున, వైద్యానికి 2.16 శాతం, 2.23శాతం, 2.02 శాతం, 2.01 శాతం, 2.01 శాతం చొప్పున మాత్రమే కేటాయించిందని గుర్తుచేశారు. ప్రపంచంలో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థల్లో మనదేశాన్ని ఒకటిగా నిలపాలంటే ఈ కేటాయింపులు సరిపోవని పేర్కొన్నారు. రాబోవు బడ్జెట్‌లో (2023-24) విద్యారంగానికి 10 శాతం, వైద్య రంగానికి ఆరు శాతం నిధులు కేటాయించాలని కోరారు. ప్రభుత్వ విద్య, వైద్య రంగాలను అభివృద్ధి చేసేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## బంజారాహిల్స్‌లో సిలి మ్యాట్రెస్ గ్యాలరీ ప్రారంభం

**హైదరాబాద్ :** అమెరికాకు చెందిన మ్యాట్రెస్ కంపెనీ సిలి మ్యాట్రెస్ బంజారాహిల్స్ రోడ్డు నెంబర్ 1లో తన నూతన స్టోర్‌ను ప్రారంభించింది. భారత్‌లో ఇది తమకు సంస్థ రెండో సొంత స్టోర్ అని పేర్కొంది. దేశంలో సిలి మ్యాట్రెస్ 25వ స్టోర్ కూడా ఇదేనని తెలిపింది. ఇందులో రూ.68 వేల నుంచి రూ.8 లక్షల ధరల్లో మన్నికైన మ్యాట్రెసెస్ లభ్యమవుతాయని సిలి ఇండియా డైరెక్టర్ జిఎస్ఎస్ జగన్నాథ్ తెలిపారు.

## ఉత్తర్వులు జారీ

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగులకు సర్కారు గుడ్‌న్యూస్ చెప్పింది. ఉద్యోగులకు ఒక డిఎ (2.73 శాతం) మంజూరు చేస్తూ ఆర్థిక శాఖ స్పెషల్ సిఎస్ రామకృష్ణారావు సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. జనవరి పింఛన్‌తో కలిపి ఫిబ్రవరిలో పింఛన్‌దారులకు డిఎ చెల్లించనుంది. 2021 జులై నుంచి 2022 డిసెంబర్ నెలాఖరు వరకు ఎనిమిది విడతల్లో డిఎ బకాయిలను జిపిఎఫ్‌లో జమ చేయనున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొంది. సిఎం కెసిఆర్ నిర్ణయం మేరకు ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు కరవు భత్యం (డిఎ) 2.73 శాతం పెంచుతూ తెలంగాణ ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని ఆర్థికశాఖ మంత్రి హరీశ్ రావు తెలిపారు. ఈ మేరకు ఆయన ట్వీట్ చేశారు. ఉద్యోగులు, పెన్షనర్ల డిఎను 17.29 నుంచి 20.02 శాతానికి పెంచినట్లు తెలిపారు. డీఏ పెంపుతో 4.40 లక్షల మంది ఉద్యోగులు, 2.88 లక్షల మంది పెన్షనర్లకు లబ్ధి చేకూరనున్నట్లు ఆయన పేర్కొన్నారు.

## సిప్లా బ్రీత్‌ఫ్రీ క్యాంపెయిన్

**హైదరాబాద్ :** ఔషధ ఉత్పత్తుల కంపెనీ సిప్లా లిమిటెడ్ రోగులను చేరడానికి బ్రీత్‌ఫ్రీ యాత్రను ప్రారంభించినట్లు పేర్కొంది. దీంతో ప్రజలు అస్థమా లేదా క్రానిక్ అబ్‌స్ట్రక్టివ్ పల్మనరీ డిసీజ్ (సిఒపిడి) వంటి శ్వాసకు సంబంధించిన తీవ్రమైన సమస్యలను పరీక్షల ద్వారా గుర్తించేందుకు సహకరించనున్నట్లు పేర్కొంది. బ్రీత్‌ఫ్రీ యాత్ర మూడు వారాల పాటు 300కు పైగా పట్టణాల్లో 60,000కు పైగా రోగులకు మద్దతును ఇవ్వనుందని తెలిపింది.

## వడ్డెర వృత్తిదారుల సమస్యల పరిష్కారానికి కృషి

**బుర్ర వెంకటేశం**

ప్రజాశక్తి -హైదరాబాద్ బ్యూరో

వడ్డెర వృత్తిదారుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని బిసి సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి బుర్ర వెంకటేశం తెలిపారు. వడ్డెర వృత్తిదారుల సంఘం క్యాలెండర్‌ను సోమవారం హైదరాబాద్‌లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వడ్డెర వృత్తిదారులు తీవ్ర సమస్యలను ఎదుర్కొంటున్నారనీ, వాటిని ప్రభుత్వం దృష్టికి తీసుకుపోతానని తెలిపారు. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు కుంచం వెంకటకృష్ణ, రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఇడగొట్టి సాయిలు, పల్లపు విగ్నేష్, రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్ దేరంగుల రామకృష్ణ, రాష్ట్ర నాయకులు దండుగుల నరసింహులు, దేరంగుల కృష్ణ, బొంత కొమురెల్లి ఇరగ దిండ్ల కురుమయ్య తదితరులు పాల్గొన్నారు

## అంబేద్కర్ విగ్రహ ప్రతిష్టాపనకు అనుమతివ్వండి

**సిఎస్‌కు కాంగ్రెస్ బృందం వినతి**

ప్రజాశక్తి -హైదరాబాద్ బ్యూరో

పంజాగుట్ట సర్కిల్‌లో అంబేద్కర్ విగ్రహాన్ని ప్రతిష్టించేందుకు అనుమతి ఇవ్వాలని కాంగ్రెస్ బృందం కోరింది. ఈ మేరకు సోమవారం బిఆర్‌కె భవన్‌లోని సచివాలయంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతకుమారికి వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో సిఎల్‌పి నేత మల్లు భట్టి విక్రమార్క, ఎఐసిసి కార్యదర్శి ఎమ్మెల్యే శ్రీధర్ బాబు, పిసిసి మాజీ అధ్యక్షులు హనుమంతరావు, మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్, పిసిసి సీనియర్ ఉపాధ్యక్షులు మల్లు రవి ఉన్నారు.

## బిఆర్ఎస్ అరాచకాలపై చార్జ్‌షీట్ విడుదల చేస్తాం

**ఏలేటి మహేశ్వర్ రెడ్డి**

ప్రజాశక్తి -హైదరాబాద్ బ్యూరో

బిఆర్ఎస్ అరాచకాలపై త్వరలో చార్జ్‌షీట్ విడుదల చేస్తామని ఎఐసిసి కార్యక్రమాల అమలు కమిటీ చైర్మన్ ఏలేటి మహేశ్వర్‌రెడ్డి వెల్లడించారు. ఇప్పటికే బిజెపిపై ఎఐసిసి చార్జ్‌షీట్ విడుదల చేసిందని గుర్తు చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో ఈ రెండు పార్టీలు విఫలం చెందాయన్నారు. సోమవారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో ఆయన విలేకర్లతో మాట్లాడారు. ప్రతి నియోజకవర్గానికి లక్ష ఎకరాలకు సాగు నీరు ఇస్తామన్న హామీ ఏమైందని ప్రశ్నించారు.

నేతాజీ జయంతి సభలో మాట్లాడుతున్న జస్టిస్ చంద్ర కుమార్

## యువత దేశ భవిష్యత్తు నిర్ణేతలు

- జస్టిస్ చంద్ర కుమార్

ప్రజాశక్తి కల్చరల్

దేశ భవిష్యత్ యువతపై ఆధారపడి ఉందని హైకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ చంద్రకుమార్ అన్నారు. స్రవంతి సాంస్కృతిక వేదిక ఆధ్వర్యంలో రవీంద్ర భారతిలో స్వతంత్ర సమరయోధుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ 125వ జయంతి నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జస్టిస్ చంద్రకుమార్ పాల్గొని సుభాష్ చంద్రబోస్ చిత్ర పటానికి పూల మాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగంపై పాలకులకు గౌరవం లేదన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేసే పనుల వల్ల దేశంలో సంపద కేవలం ఒక శాతం వారికే పరిమితమైందని విమర్శించారు. దేశంలో లక్షల మంది బాల కార్మికులుగా ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో పది శాతం మందిపై టాక్స్ విధిస్తే పదో తరగతి వరకు ఉచిత విద్య అందించవచ్చు అన్నారు. హిందూ ముస్లిములు కలిసి ఉండాలంటే యువత వల్లే సాధ్యమవుతుందన్నారు. ప్రొఫెసర్ పి ఎల్ విశ్వేశ్వరరావు మాట్లాడుతూ.. యువత సుభాష్ చంద్రబోస్ ఆశయాలను కొనసాగించాలని సూచించారు. స్రవంతి సాంస్కృతిక వేదిక అధ్యక్షురాలు ప్రమీల సభాధ్యక్షత వహించిన కార్యక్రమంలో ప్రముఖ కవి రాపోలు సుదర్శన్ పాల్గొన్నారు.

టోర్నమెంట్‌లో విజయం సాధించిన వారిని అభినందిస్తున్న జనార్దన్ రెడ్డి

## క్రీడాకారులను ప్రోత్సహిస్తున్న ఫ్రెండ్స్ క్లబ్‌కు అభినందనలు

- టిడిసి చైర్మెన్ ఉప్పల శ్రీనివాస్‌గుప్త, టిఎస్‌పిఎస్సి చైర్మెన్ డి జనార్దన్ రెడ్డి

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

మంచి ఆశయంతో ఏర్పడిన ఫ్రెండ్స్ క్లబ్ 15 ఏళ్లుగా అంకితభావంతో పనిచేస్తూ స్నేహితులను, క్రీడాకారులను ప్రోత్సహించడం అభినందనీయమని రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మెన్ ఉప్పల శ్రీనివాస్ గుప్త, రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మెన్ డి జనార్దన్ రెడ్డి అన్నారు. హైదరాబాద్ నాగోల్ డివిజన్‌లోని బండ్లగూడలో గల వి- స్పోర్ట్స్ అకాడమీలో ఫ్రెండ్స్ క్లబ్ ఆర్గనైజింగ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఫ్రెండ్స్ కప్-2023 ఇంటర్ క్లబ్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్ ముగింపు కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. క్రీడాకారులకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. క్రీడలు మానసిక ఉల్లాసానికి, శారీరక దారుఢ్యానికి ఎంతో దోహదపడతాయని చెప్పారు. క్రీడలను ప్రోత్సహించేందుకు అందరూ కలిసి రావడం మంచి నిర్ణయమన్నారు. తనకు క్రీడలు అంటే ఎంతో ఇష్టమని, క్రీడాకారులకు తన వంతు సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని శ్రీనివాస గుప్త తెలిపారు. ఈ సందర్భంగా చైర్మెన్‌ను నిర్వాహకులు సన్మానించారు. ఈ టోర్నమెంట్‌లో పాల్గొని విజయం సాధించిన వారు.. 35 ప్లస్ విభాగంలో వేణు, కార్తీక్, 50 ప్లస్ విభాగంలో వరంగల్ టాస్క్‌ఫోర్స్ ఎసిపి జితేందర్ రెడ్డి, జితేందర్‌రెడ్డి ఉన్నారు. ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి ఎసిపి నరేష్, ఎసిపి వెంకట్ రెడ్డి, అడిషనల్ ఎస్‌పి శోభన్ బాబు, నరేందర్, రాజిరెడ్డి, రఘుపతి రెడ్డితోపాటు వివిధ జిల్లాల నుంచి వచ్చిన క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## టీశాక్స్ నుంచి బదిలీ అయినా... వాహనం వదలని మాజీ ఎపిడి

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ మండలి (టీశాక్స్) హెచ్‌ఐవి, ఎయిడ్స్ రహిత రాష్ట్రం కోసం ఎంత పని చేస్తుందో, ఏమోగానీ ఎప్పుడు వివాదాల్లో చిక్కుకుంటుంది. అందులో పని చేసే ఉన్నతాధికారులపై ఆరోపణలు కొనసాగుతున్న వైనం విదితమే. అయితే ఏళ్ల తరబడి ఆ సంస్థలో ఎపిడిగా పని చేసిన అధికారి ఇటీవల బదిలీ అయ్యారు. డిహెచ్ వద్ద రిపోర్ట్ చేశారు. అయినప్పటికీ టీశాక్స్‌లో ఎక్కువ సమయం గడుపటం.. అక్కడి సిబ్బంది విధి నిర్వహణకు ఇబ్బందికరంగా మారిందని ఉద్యోగులు చర్చించుకుంటున్నారు. పైపెచ్చు అంతకు ముందు ఎపిడిగా ఆమె వాడిన వాహనాన్ని రిలీవ్ తర్వాతా ఉపయోగించుకుంటున్నట్టు సమాచారం. గతంలో ఎన్‌జిఒలు యుటిలైజేషన్ సర్టిఫికెట్లు సమర్పించకపోయినా నిధులు విడుదల చేశారనీ, నియామకాల్లో ఎక్కువ మార్కులు వచ్చిన వారిని కాదనీ, తక్కువ మార్కులు వచ్చిన వారికి పోస్టింగ్‌లు ఇచ్చారని ఆమెపై ఆరోపణలు వచ్చాయి. తమ పట్ల అసభ్య పదజాలం ఉపయోగిస్తూ అవమానిస్తున్నదని ఉద్యోగులు వైద్యారోగ్యశాఖ ముఖ్య కార్యదర్శికి ఫిర్యాదు కూడా చేశారు. దీనికి తోడు రిలీవ్ తర్వాత కూడా వాహనాన్ని ఉపయోగించుకుంటూ హెచ్‌ఐవి రోగుల డబ్బులను వృథా చేస్తున్నారని ఉద్యోగులు చర్చించుకుంటున్నారు. టీశాక్స్ కార్యక్రమాల్లో ఇతరులు జోక్యం చేసుకోకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని ఉద్యోగులు కోరుతున్నారు.

## గొర్లకాపర్లకు జిఎంపిఎస్ డైరీ ఎంతో ఉపయోగం

- డైరీ ఆవిష్కరణలో మంత్రి తలసాని వెల్లడి

ప్రజాశక్తి -హైదరాబాద్ బ్యూరో

గొర్రెలు, మేకల పెంపకందారులసంఘం (జిఎంపిఎస్) రూపొందించిన డైరీ... గొర్లకాపర్లకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని రాష్ట్ర పశు సంవర్ధకశాఖ మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ చెప్పారు. హైదరాబాద్‌లోని తన నివాసంలో సోమవారం జిఎంపిఎస్ డైరీ-2023ను మంత్రి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిఎంపిఎస్ నేతలను అభినందించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గొర్లకాపరులకు, ప్రభుత్వానికి మధ్య ఈ డైరీ వారధిగా ఉంటుందని తెలిపారు. గొర్లు, మేకలకు ఏ నెలలో ఎలాంటి వ్యాధులు వస్తున్నాయో, ఎలాంటి మందులు వాడాలో డైరీలో ముద్రించడం మంచి పరిణామమన్నారు. వృత్తినే నమ్ముకుని జీవిస్తున్న ఆవులు, గొర్రెల కాపరులను రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకుంటుందన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా రాష్ట్ర ప్రభుత్వం 3.94 లక్షల యూనిట్ల గొర్రెలను పంపిణీ చేసిందనీ, తద్వారా గొల్లకురుమల కుటుంబాల్లో వెలుగులు నింపిందని చెప్పారు. ఈ పథకం కోసం రూ ఐదువేల రూపాయలను ఖర్చు చేశామన్నారు. రెండో విడత పంపిణీకి ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తున్నదన్నారు. గొర్లకాపరులు కిందిస్థాయిలో ఎదుర్కొంటున్న సమస్యలు తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిఎంపిఎస్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి కిల్లె గోపాల్, ఉడుత రవీందర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు, సహాయ కార్యదర్శులు అమీర్ పేట్ మల్లేష్, బొల్లం అశోక్, అవిశెట్టి శంకరయ్య, కాడబోయిన లింగయ్య, తుషాకుల లింగయ్య, సాదం రమేష్, పాల్గొన్నారు.

## జి నారాయణమ్మ కాలేజీలో 'క్లైమేట్'పై సదస్సు

ప్రజాశక్తి - హైదరాబాద్

జి నారాయణమ్మ ఇంజనీరింగ్ కాలేజీలో ఏర్పాటు చేసిన "5 పాయింట్ అండర్ స్టాండింగ్ ఆఫ్ క్లైమేట్ చేంజ్ అండ్ కరెక్టివ్ యాక్షన్స్" అనే అంశంపై ఐఐటి ముంబయి ప్రొఫెసర్ చేతన్ సోలంకి మాట్లాడారు. ఈ సదస్సులో వాతావరణ మార్పులపై ప్రధానంగా చర్చించారు. సాంప్రదాయ విద్యుత్ ఉపయోగాన్ని తగ్గించాల్సిన అవసరం ఉందని చేతన్ సూచించారు. అధిక విద్యుత్ ఉపయోగం వల్ల వాతావరణ ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో 300 మంది ఔత్సాహిక విద్యార్థినీలు పాల్గొన్నారు.